# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>14.09.2025.</u>**

## <u>దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన క్యూలైన్లను, హోల్డింగ్ ఏరియాలను నడుచుకుంటూ పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.</u>

ఈ రోజు ది.**<u>14.09.2025</u>** తేదిన ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ. ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు మరియు ఇతర పోలీస్ అధికారులతో కలిసి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని వినాయక టెంపుల్ వద్ద నుండి ఏర్పాటు చేసిన క్యూలైన్స్ లను స్వయంగా నడుచుకుంటూ పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు సలహాలు అందించడం జరిగింది. అదే విధంగా వాహనాల కోసం ఏర్పాటు చేయు పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది.

ఈ నేపధ్యంలో నగర పోలీస్ కమీషనర్ గారు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్స్ లలో స్వయంగా నడుచుకుంటూ వెళ్ళి బారిగేటింగ్, హోల్డింగ్ ప్రదేశాలను పరిశీలించి భక్తులు లోనికి వెళ్ళడానికి బయటకు రావడానికి ఏర్పాటు చేసిన మార్గాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. అదేవిధంగా వాహనాల పార్కింగ్ కోసం భవానీపురం, పున్నమిఘాట్ మొదలగు ప్రాంతాలలో అనువైన ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారితో పాటు పశ్చిమ జోన్ ఇన్ ఛార్జ్ డి.సి.పి. శ్రీ జి.రామకృష్ణ గారు, పశ్చిమ ఏ.సి.పి. శ్రీ దుర్గారావు గారు, సౌత్ ఏ.సి.పి. డి.పావన్ కుమార్ గారు, ట్రాఫిక్ ఏ.సి.పి. శ్రీ జె.రామ చంద్రరావు గారు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ గురుప్రకాష్ గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

*** * ***